క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రేమలత

సిరిసిల్లటౌన్: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జి ప్రేమలత అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో జడ్జీలు శ్రీలేఖ, సౌజన్య, డాక్టర్ జైల్‌సింగ్, లోక్‌అదాలత్ సభ్యుడు చింతోజ్ భాస్కర్ పాల్గొన్నారు.

ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో..

వేములవాడ అర్బన్: వేములవాడ పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఐఎంఏ ఉమెన్స్ వింగ్ జిల్లా ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐఎంఏ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నాగుమల్ల పద్మలత మాట్లాడుతూ, క్యాన్సర్‌ను నివారణకు అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. డాక్టర్ శోభారాణి, శ్రీవాణి, గీతవాణి, అనిత, నాగుమల్ల శ్రీనివాస్, సంతోష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాజన్న ఆలయ పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు

ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం మద్దికుంటలో నిర్వహిస్తున్న శ్రీ మెట్టు రాజరాజేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం ముగిశాయి. మధుసూదనానంద సరస్వతీ స్వాములు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. కళాన్యాసం, ప్రాణప్రతిష్ఠ, మహాబలి నివేదనం, నేత్రోన్మీలనం, పూర్ణాహుతి, కుంభాభిషేకం, మహాపూజ నిర్వహించారు. అనంతరం శివకల్యాణం కన్నుల పండువగా జరిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నదానం చేయగా.. జీకే ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత అంజిబాబు ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేశారు. సర్పంచ్ జనగామ భాగ్యశ్రీ, అనిల్, శ్రీనివాస్, తిరుపతి, స్వామి, వేణు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో శనివారం ఏఎంసీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఏఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంజీవ్, వైస్ చైర్మన్ చందన్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ సాదుల్, పశువైద్యాధికారి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం

వేములవాడ: రక్తదానం మహాదానమని ఆధ్యా ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. శనివారం సినారె కళామందిరంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోలి మోహన్, రాజు, సాయి, రవి, తిరుపతి, కిషన్, హరీష్, దేవయ్య, వంశీ, సాయికృష్ణ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

వీర్నపల్లి(సిరిసిల్ల): సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం వీర్నపల్లిలో నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. మారుమూల ప్రాంత సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. వెంకట్రాయిని చెరువులో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందేలా పోరాటం చేస్తామని తెలిపారు. బీజేపీ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, బూత్ అధ్యక్షుడు శ్రీ నివాస్, గోవర్ధన్, నాయకులు కాజిబాబు, వినోద్, రాజేందర్, రాజు, ప్రవీణ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వేములవాడ: వేములవాడ శివారులోని మహాలక్ష్మీవీధి, మల్లారంరోడ్డులోని మూలవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్ శనివారం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కిక్ కొట్టి.. పతకం పట్టి

• కరాటేలో రాణిస్తున్న బుడతలు • రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు

సండే స్పెషల్

సిరిసిల్లఅర్బన్: పిట్ట కొంచెం.. కూత ఘనం అనే తరహాలో సిరిసిల్లకు చెందిన కరాటే క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షకుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. ఓ వైపు తమ చదువు కొనసాగిస్తూనే ఉదయం, సాయంత్రం వేళల్లో సాధన చేస్తూ పోటీలకు సన్నద్ధమవుతున్నారు. ఇటీవల హైదరాబాద్, వరంగల్‌లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, హైదరాబాద్‌లలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లోనూ పాల్గొని పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ చిన్నారులు ఎక్కడ పోటీలు జరిగినా అక్కడ పవర్‌ఫుల్ పంచ్‌లు, చక్కని కటాస్, ఈజీ స్ట్రెచ్చింగ్, కిక్స్ తదితర విన్యాసాలు ప్రదర్శిస్తూ ఔరా అనిపిస్తున్నారు.



ఇటీవల జరిగిన అంతర్ జాతీయ స్థాయి కుంగ్ ఫూ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు



ఆసక్తి కనబరుస్తున్నారు



కుంగ్‌ఫూ, కరాటే నేర్చుకునేందుకు పిల్లలు ఆసక్తి కనబరుస్తున్నారు. బాలురే కాకుండా బాలికలు కూడా శిక్షణ పొందుతున్నారు. చిన్నారులను తల్లిదండ్రులు సైతం ప్రోత్సహిస్తున్నారు. మా వద్ద శిక్షణ పొందిన ఎంతో మంది రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. – వొడ్నాల శ్రీనివాస్, కుంగ్‌ఫూ మాస్టర్

ఆత్మస్థైర్యం పెరుగుతుంది



కుంగ్‌ఫూ, కరాటేతో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ప్రస్తుత సమాజంలో బాలికలు ఆత్మరక్షణకు కరాటే లాంటివి నేర్చుకోవాలి. మొదట్లో కొంచెం భయం అనిపించినా రానురాను ఆసక్తి పెరిగింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో జాతీయస్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో పాల్గొని బంగారు పతకం గెలుచుకున్న.

– జె.సుచిత, 8వ తరగతి విద్యార్థిని

చాలా పతకాలు గెలుచుకున్న



రెండేళ్లుగా కరాటే, కుంగ్‌ఫూలో శిక్షణ పొందుతున్న. ఇటీవల జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణ, వెండి పతకాలు గెలుపొందాను. హైదరాబాద్, మంచిర్యాల, విజయవాడలో జరిగిన కుంగ్‌ఫూ పోటీల్లో పాల్గొన్న. బ్లాక్‌బెల్ట్ సాధించేందుకు కృషి చేస్తున్న.

– వి. సుచిత్, గ్రీన్‌బెల్ట్, 4వ తరగతి విద్యార్థి

మహిళలకు తప్పనిసరి



నాలుగేళ్లుగా కరాటే, కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్, వుషు లాంటి విద్యలు నేర్చుకుంటున్న. జాతీయ, రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో పలుసార్లు బంగారు, వెండి పతకాలు గెలుచుకున్న. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణతో ధైర్యం పెరిగింది. మరింత కష్టపడి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు కసరత్తు చేస్తున్న. మహిళలు తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి విద్య తప్పనిసరి. – వొడ్నాల నివేదిత, 10వ తరగతి, జెడ్పీ బాలికల పాఠశాల

ఆధ్యాత్మికం: మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్‌లోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఉదయం స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. – తంగళ్లపల్లి

పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

చందుర్తి: పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని జెడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. శనివారం చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమిక పాఠశాలలో జెడ్పీ నిధులు రూ.1.50లక్షలతో చేపట్టిన బోర్, మోటారుకు భూమిపూజ చేశారు. పాఠశాలల్లో తాగునీటి సమస్య ఉండవద్దనే లక్ష్యంతో జెడ్పీ నిధులు పాఠశాలలకే కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు వచ్చిన ప్రతీ హామీని దశల వారీగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమ్ము అంజయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, నాయకులు నగేశ్, గుడిసె రమేశ్, దేవస్వామి, హెచ్‌ఎం చంద్రశేఖర్‌రాజు, వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న జెడ్పీటీసీ

విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల పట్టణంలోని 11 కేవీ ఫీడర్ల లో విద్యుత్ మరమ్మతులు చేస్తున్నందున ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ విష్ణు తేజ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.30ల వరకు గాంధీచౌక్, విద్యానగర్, గీతానగర్, మున్సిపల్ ఏరియ, గాంధీనగర్, శాంతినగర్, రాళ్ళబావి, మోహర్‌నగర్, పత్తిపాక వీధి, వెంకటేశ్వర ఆలయ ఏరియా, సిద్దులవాడ తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



శ్రీకాంత్

చందుర్తి: భారతీయ జనతా పార్టీ యువ మోర్చా (బీజేవైఎం) మండల అధ్యక్షుడిగా అంబాల శ్రీకాంత్‌ను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బండపల్లికి చెందిన శ్రీకాంత్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కాగా తన ఎన్నికకు సహకరించిన బీజేపీ మండల అధ్యక్షుడు పోంశెట్టి రాకేశ్, పార్టీ నాయకులకు శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు శ్రీగోవిందరాజుల స్వామి కల్యాణం

చందుర్తి: మండలంలోని సనుగుల శివారు ఎర్ర, పటేల్ చెరువుల వద్ద గల గుట్టపై వెలసిన శ్రీగోవిందరాజుల స్వామి కల్యాణాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ లింగంపల్లి కరుణాకర్, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని భక్తులే కాకుండా వేములవాడ, కథలాపూర్, హైదరాబాద్‌ల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నందున ఏర్పాట్లు చేశామని వివరించారు.

6 నుంచి రాజన్న ప్రీమియర్ లీగ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 6వ తేదీ నుంచి రాజన్న ప్రీమియర్ లీగ్ కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.లచ్చాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న వాలీబాల్, 7న కబడ్డీ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 10 గంటల లోపు హాజరు కావాలని కోరారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



వృద్ధురాలి మృతదేహం

సిరిసిల్లక్రైం: సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధురాలు మృతిచెందింది. పోలీసుల వివరాలు.. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలిని (69) దాదాపు 20 రోజుల క్రితం కొందరు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. ఆచూకీ నిమిత్తం వృద్ధురాలి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ అనిల్‌కుమార్ తెలిపారు.

ఆలయంలో చోరీ

ముస్తాబాద్(సిరిసిల్ల): ముస్తాబాద్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని దొంగలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాల్లో ఇద్దరు దొంగలు ఆలయ పరిసరాల్లోకి వచ్చినట్లుగా రికార్డు అయ్యింది. పలు కెమెరాలను దొంగలు ధ్వంసం చేశారు. దొంగల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని ఎస్సై తెలిపారు.

విద్యావసరుల మెరుగుకు సర్కార్ ప్రాధాన్యత

బోయినపల్లి(చొప్పదండి): సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో విద్యావసరుల మెరుగుకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొదురుపాక హైస్కూల్‌లో రాష్ట్ర నాయకుడు జోగినిపల్లి రవీందర్‌రావు కూతురు పోల్సాని సౌమ్య శ్రీనివాసరావు దంపతుల కూతురు అనన్య విద్యార్థుల కోసం వితరణగా అందించిన మొబైల్ లైబ్రరీని ప్రారంభించారు. అనంతరం కొదురుపాకకు చెందిన ఆరగురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, మరో ఇద్దరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే గ్రామానికి చెందిన సుద్దాల తిరుపతి ఇటీవల ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబానికి పార్టీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ వర్లపల్లి వేణుగోపాల్, జెడ్పీటీసీ కత్తెరపాక ఉమ, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, వైస్‌ఎంపీపీ నాగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొండయ్య, హెచ్‌ఎం రంగనాథశర్మ తదితరులు ఉన్నారు.



అనన్యను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

దళితబంధు అమలు చేయాలని నిరసన

ఇల్లంతకుంట: రాష్ట్రంలోని దళితులందరికీ దళితబంధు పథకం అమలు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం ఇల్లంతకుంటలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని దళితులందరికీ దళితబంధు అమలు చేస్తామని చెప్పి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. అలాగే ప్రతీ దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలోని దళితుల కోసం రాజీనామా చేయాలన్నారు. నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి హరీశ్, స్వామి, ప్రసన్న, రంజిత్, మహేశ్, శ్రీను, కృష్ణ, అఖిల్, చింటు, అరవింద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సెస్ గ్రామ ప్రతినిధుల నియామకం

వేములవాడఅర్బన్/సిరిసిల్లఅర్బన్/ముస్తాబాద్/ఇల్లంతకుంట/కోనరావుపేట/బోయినపల్లి/తంగళ్లపల్లి/చందుర్తి/వీర్నపల్లి: జిల్లాలోని పలు పట్టణ, మండలాల్లో శనివారం సెస్ గ్రామ ప్రతినిధులను ఎన్నుకున్నారు.

- వేములవాడ మండలం రుద్రవరం గ్రామ సెస్ గ్రామ ప్రతినిధులుగా కత్తి కనుకయ్య, ద్యానవపెల్లి, రవీందర్‌లు ఎన్నికయ్యారు.
- సిరిసిల్ల మున్సిపల్ పరిధి 24వ వార్డు సెస్ ప్రతినిధిగా నరేశ్‌యాదవ్ ఎన్నికయ్యారు.
- ముస్తాబాద్ సెస్ ప్రతినిధులుగా మిడిదొడ్డి శెరయ్య, శ్యాగ దేవయ్య, మొర్రాయిపల్లెలో నాంపెల్లి, మహ్మద్ అజీమ్, చీకోడులో బాల్‌రాజురెడ్డి, వెంకటస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- ఇల్లంతకుంట గ్రామ సెస్ ప్రతినిధులుగా ఎర్రోజు చంద్రశేఖర్, అంతగిరి అంజయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- కోనరావుపేట మండలం నాగారంలో సెస్ ప్రతినిధులుగా బాస జనార్ధన్, దుంపెట నాగరాజు ఎన్నికయ్యారు.



నియమితులైన రుద్రవరం గ్రామ సెస్ ప్రతినిధులు

- బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామ సెస్ ప్రతినిధులుగా నాగుల సాంబయ్య, మాశం అంజయ్యలు ఎన్నికయ్యారు.
- తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్‌లో గున్నాల రాములు, దాచారం శ్రీనివాస్, నర్సింహులపల్లెలో ఇట్టిరెడ్డి సత్తిరెడ్డి, గ్యాదనవేని పర్శరాములు, లక్ష్మీపూర్‌లో బద్ధం భూపతి రెడ్డి, తక్కల్ల కుషాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామ సెస్ ప్రతినిధులుగా యెల్ల దశరథం, ఆవారి మనోహర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
- వీర్నపల్లి మండలం భూక్యతండా గ్రామ ప్రతినిధిగా భూక్యదేవ్‌సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



వైభవంగా బోనాల పండుగ

కోనరావుపేట మండలం కొలనూర్‌లో శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరయ్య కామరాతి కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం గంగాబోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘ మహిళలు నెత్తిన బోనాలతో గ్రామంలో ఊరేగింపు జరిపారు. ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో యాదవ సంఘం అధ్యక్షుడు వీరవేణి దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. – కోనరావుపేట

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని బూర్గుపల్లి నుంచి కోరెం, అనంతపల్లి గ్రామాల మీదుగా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామ శివారు వరకు బీటీ రోడ్డు నిర్మాణంలో కంకర తవ్వి.. వదిలేశారు.. శీర్షికన శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు స్పందించారు. పది రోజులుగా కంకర తవ్వి వదిలేసిన రోడ్డుపై శనివారం కంకర పోసి నేర్పిస్తున్నారు. త్వరలో పూర్తిస్థాయి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని పీఆర్ ఏఈ యాదగిరి తెలిపారు.



బీజేపీ బలోపేతానికి సైనికుడిలా పనిచేయాలి

ముస్తాబాద్: గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పార్టీ పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్ అన్నారు. శనివారం ముస్తాబాద్ ఏఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, నాయకులు కృష్ణ, సంతోశ్‌రెడ్డి, మెంగని మహేందర్, వెంకటేశ్, తిరుపతి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం కోసం పనిచేయాలి

వేములవాడఅర్బన్: ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని అనుపురంలో నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మహేశ్, మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి నాగరాజు, నిఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆడెపు రవీందర్

ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరాటం

గంభీరావుపేట(సిరిసిల్ల): ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. గంభీరావుపేట మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా సాదరంగా ఆహ్వానించారు. సమావేశంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

ఆకట్టుకున్న 'మోడల్ మార్కెట్'

పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిరంలో చిన్నారులచే ఏర్పాటు చేసిన మోడల్ మార్కెట్ ఆకట్టుకుంది. మార్కెట్‌లో అమ్మకాలు చేసే వారి జీవన విధానాలు ప్రత్యక్షంగా తెలుసుకునే వీలు కలిగింది. అలాగే కష్టజీవుల వృత్తులతో పాటు వివిధ ప్రొఫెషన్‌ను కూడా అనుకరించి అలరించారు. చిన్నపిల్లలు ఏర్పాటు చేయించిన దుకాణాల్లో పేరెంట్స్ కొనుగోలు చేసి ఉత్సాహపరిచారు. శిశుమందిర్ నిర్వాహకులు నాగేందర్‌రెడ్డి, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్న సిరిసిల్ల



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా: 9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899